వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 6 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-

# జూలై రెండో వారంలో రాష్ట్ర బడ్జెట్

- అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న సర్కార్
- మార్చిలో ఓటాన్ అకౌంట్‌ను ప్రతిపాదించిన ప్రభుత్వం
- ఇప్పుడు పూర్తి స్థాయి పద్దుపై కసరత్తులు
- కేంద్ర బడ్జెట్‌పై గంపెడాశలు
- 18 నుంచి శాఖల వారీగా మంత్రులతో డిప్యూటీ సీఎం భేటీలు
- అదే రోజు క్యాబినెట్‌లో రుణమాఫీతోపాటు బడ్జెట్‌పైనా చర్చ



ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వర్షాకాల సమావేశాల నిర్వహణపై దృష్టి సారించింది. ఆ సమావేశాల్లోనే పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఎంపీ ఎలక్షన్లు, సంబంధిత నోటిఫికేషన్, కోడ్ కారణంగా రేవంత్ సర్కారు గత మార్చిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రతిపాదించిన సంగతి విదితమే. అయితే నిబంధనల ప్రకారం జులై చివరి నాటికి పూర్తి స్థాయి పద్దును అసెంబ్లీకి సమర్పించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వివిధ శాఖల నుంచి ప్రతిపాదనలను స్వీకరించాలంటూ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి,

-మిగతా 2 లో



## నీట్‌లో 1563 మందికి గ్రేస్ మార్కుల తొలగింపు

- వారికి మరోమారు పరీక్ష రాసే అవకాశం
- లేదంటే గ్రేస్ మార్కులు లేకుండా ఇంటర్వ్యూ
- సుప్రీంకు తెలియచేసిన కేంద్ర ప్రభుత్వం
- నీట్ కౌన్సిలింగ్‌పై స్టేకు సుప్రీం నిరాకరణ
- విచారణ జూలై 8కు వాయిదా

ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ,

ఎంబీబీఎస్, బీడీఎస్..ఇతర వైద్య కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్)- యూజీ 2024లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తిన వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ ఫలితాల్లో 1500 మందికి పైగా అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులను తొలగిస్తామని సుప్రీంకోర్టుకు తెలియజేసింది. వారికి మళ్లీ పరీక్ష రాసే అవకాశం కల్పిస్తామని చెప్పింది. ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్షలో 1563 మంది విద్యార్థులకు అదనంగా గ్రేస్ మార్కులు ఇచ్చారు. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లో మార్పులు, పరీక్ష కేంద్రాల వద్ద సమయం కోల్పోవడంతో వీటిని కలిపారు. అయితే దీనిపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో పాటు నీట్ పరీక్షలో అక్రమాలపై ఆరోపణలు రావడంతో గతవారం కేంద్ర విద్యాశాఖ నలుగురు సభ్యులతో కమిటీ వేసింది. కోల్పోయిన సమయానికి పరిహారంగా గ్రేస్ మార్కులు పొందిన 1563 విద్యార్థులపై ఈ కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది.

కమిటీ నిర్ణయాలను కేంద్రం

-మిగతా 2 లో



## తెలంగాణలో పాఠ్యపుస్తకాలు వెనక్కు

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్,

తెలంగాణలో పాఠ్య పుస్తకాలు వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. బుధవారం పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు అధికారులు పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్‌లు పంపిణీ చేశారు. విద్యాశాఖ

-మిగతా 2 లో

# ఎక్సైజ్ శాఖలో ఏం జరుగుతోంది?

- గత కొన్ని రోజులుగా నెలకొన్న పరిణామాలపై సీఎం ఆగ్రహం
- సంబంధిత మంత్రికి తెలియకుండానే అనుమతులిస్తున్నారా?
- నిలిపేసిన సోమ్, టోయిట్ కంపెనీలకు అనుమతులు
- ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని సర్కార్ ఆందోళన
- నేడు అబ్కారీశాఖపై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్

రాష్ట్రంలో కొత్తగా ఎలాంటి లిక్కర్ షాపులకు అనుమతులివ్వ లేదని ఆబ్కారీ శాఖ మంత్రి గత నెలలో ప్రకటించారు. మంత్రి ప్రకటించిన వారం రోజులకే మధ్యప్రదేశ్‌కు చెందిన సోమ్ డిస్టిలరీ, మౌంట్ ఎవరెస్ట్, కర్ణాటకకు చెందిన టోయిట్, హైదరాబాద్‌కు చెందిన ఎక్సాటికాతోపాటు మరో కంపెనీకి రాష్ట్రంలో బీర్ల సరఫరాకు అబ్కారీ శాఖ గ్రీన్‌సిగల్ ఇచ్చింది. ప్రతి పక్షాలతోపాటు స్వపక్షంలోనూ తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటి అనుమతులను తాత్కాలికంగా హోల్డ్‌లో పెట్టారు. తెలంగాణ కంపెనీలను కాదని కమీషన్ల కోసం ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం డిస్టలరీలకు అనుమతులిస్తున్నారని దుమారం చేలరేగడంతో ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో శుక్రవారం ఆ

-మిగతా 2 లో





## కెసిఆర్‌పై ఇడి కేసు నమోదు

-గొర్రెల కుంభకోణంలో విచారణ : ఎంపి రఘునందన్

మెదక్,:

మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కేసు నమోదు చేశారని అన్నారు. ఇప్పుడే ఆ కేసు నమోదైందని అన్నారు. అనంతరం కేసీఆర్ ను విచారణ చేసేందుకు ఈడీ అధికారులు

-మిగతా 2 లో



## ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న ప్రమాణం

2 లో

-ప్రమాణం చేయించిన చైర్మన్ గుత్తా



## పాఠ్యపుస్తకాలను వాపస్ తెప్పించడం దారుణం

- ముందుమాటలో కెసిఆర్ పేరు ఉంటే తప్పేంటి
- డబ్బులు వృధా చేయడం తప్ప మరోటి కాదు
- ప్రభుత్వ నిర్ణయంపై మండిపడ్డ సబిత, దేశిపతి

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్

తెలుగు పాఠ్యపుస్తకాల్లో కేసీఆర్ పేరుంటే తప్పేంటని మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పక్క రాష్ట్రంలో జగన్ బొమ్మలతో కూడిన కిట్లను పిల్లలకు యథావిధిగా పంపిణీ చేయాలని, ప్రజాధనం వృధా చేయొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ సీఎం చంద్రబాబు హుందాగా వ్యవహరించారు. ఆయనను

-మిగతా 2 లో



## దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం

- స్వయం సమృద్ధి సాధించేలా కృషి
- బాధ్యతలు స్వీకరించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ,

బొగ్గు ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధిస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. విదేశాలపై ఆధారపడే రోజులు పోయేలా చూస్తామని అన్నారు. మోదీ హయాంలో కోతలు లేకుండా విద్యుత్ అందిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. అధికంగా బొగ్గు ఆధారిత విద్యుత్

-మిగతా 2 లో

# జూలై రెండో వారంలో రాష్ట్ర బడ్జెట్

(మొదటి తరువాయి)

ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని శాఖలకు సమాచారం అందించారు. ఈనెల 18 నుంచి డిప్యూటీ సీఎం%ౌ% మంత్రులతో విడివిడిగా భేటీ అవుతారు. ఒక్కో రోజు ఒక్కో శాఖపై పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహిస్తారు. మార్చిలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆయా శాఖలకు కేటాయించిన నిధులు, వాటిలో ఎంత మేర ఖర్చయింది..? కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు, సహాయాల పరిస్థితిపై ఆయన కూలంకుశంగా చర్చించనున్నారు. ఆ సందర్భంగా సంబంధిత మంత్రులతో సమాలోచనలు చేయనున్నారు. లోక్‌సభ ఎన్నికల కారణంగా కేంద్రం కూడా మార్చిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌నే ప్రవేశపెట్టింది. అందువల్ల ఇప్పుడు ఎన్డీయే సర్కారు కూడా పూర్తి స్థాయి పద్దును పార్లమెంటుకు సమర్పించాల్సి ఉంటుంది. ఆ పద్దులో రాష్ట్రానికి ఇచ్చే గ్రాంట్లు, ఇతర ఆర్థిక సహాయాలను పరిశీలించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ తన పద్దుకు తుది మెరుగులు దిద్దనుంది. సీఎం రేవంత్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు అనేక హామీలిచ్చిన సంగతి విదితమే. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహాలక్ష్మీ, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత, రైతు భరోసా కోసం గ్రామ సభల ద్వారా మొత్తం 1.28 కోట్ల మంది దరఖాస్తు చేసుకున్నారు. వెరిఫికేషన్ తర్వాత 1.09 కోట్ల అప్లికేషన్లు మిగిలినట్టు ప్రభుత్వం ప్రకటించింది. వీటిలో అత్యంత కీలకమైన రైతు భరోసా కోసం రైతులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం పేదలు ఆశగా ఎదురు చూస్తున్నారు. రైతు భరోసాను అమలు చేయాలంటే బడ్జెట్‌లో సుమారు రూ.15 వేల కోట్లు (ఎకరానికి రూ.7,500 చొప్పున రెండు పంటలకు కలిపి రూ.15 వేలు) కేటాయించాలి. ఇందిరమ్మ ఇండ్లకు కూడా పెద్ద మొత్తంలో నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు గత బీఆర్ఎస్ సర్కారు రూ.7 లక్షల కోట్ల మేర అప్పు చేసిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని ప్రకటించింది. ఈ అప్పుకు నెలకు రూ.1,700 కోట్ల నుంచి రూ.1,800 కోట్ల వరకూ వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. వెరసి ఖజానాపై విపరీతమైన భారం పడుతోంది. ఇదిగాక ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేసి తీరాలని సీఎం రేవంత్ నిర్ణయించారు. 'స్థానిక సంస్థల ఎన్నికల' నేపథ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ దాన్ని ఆపకూడదని ఆయన భావిస్తున్నారు. ఇందుకోసం రూ.35 వేల కోట్లు కావాలని అధికారులు సీఎంకు తెలిపారు. ఇలాంటి ప్రతిష్టాత్మక పథకాలకు పూర్తి స్థాయి బడ్జెట్‌లో నిధులు కేటాయించాల్సి ఉంటుంది. ఆసరా పింఛన్లు రూ.4 వేలకు పెంపు, రైతు భరోసా తదితరాలను అమలు చేయటంలో జాప్యం చోటు చేసుకోవటంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఒకింత గుర్రుగా ఉన్నారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది సీట్లు గెలవటానికి ఈ అంశాలు కొంతలో కొంత ఉపయోగపడ్డాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వీలైనంత త్వరగా రైతు భరోసా, రైతు రుణ మాఫీ హామీలను అమలు చేయటం ద్వారా 'స్థానిక సమరం'లో మరింతగా సత్తా చాటాలని సీఎం రేవంత్%ౌ% తన సన్నిహితులతో చెప్పినట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఈనెల 18న నిర్వహించబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పూర్తి స్థాయి బడ్జెట్‌తోపాటు రైతు రుణమాఫీపై చర్చించి పలు కీలక నిర్ణయాలను వెలువరించనున్నారని ఓ ఉన్నతాధికారి వివరించారు. బడ్జెట్ కసరత్తులు అనుకున్నంత వేగంగా పూర్తయితే జులై రెండో వారంలో, లేదంటే ఆ నెల మూడో వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు.

# నీట్‌లో 1563 మందికి గ్రేస్ మార్కుల తొలగింపు

(మొదటి తరువాయి)

గురువారం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. 'కోల్పోయిన సమయానికి పరిహారంగా గ్రేస్ మార్కులు పొందిన ఆ 1563 మంది విద్యార్థుల స్కోర్ కార్డులను రద్దు చేయాలని కమిటీ నిర్ణయించింది. వారికి మళ్లీ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తాం. జూన్ 23న పరీక్ష నిర్వహించి ఈ నెల 30వ తేదీలోగా వారి ఫలితాలను ప్రకటిస్తాం' అని ధర్మాసనానికి కేంద్రం వెల్లడించింది. ఆ తర్వాతే కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపింది. ఒకవేళ మళ్లీ పరీక్ష రాయొద్దని అనుకునే వారు.. గ్రేస్ మార్కులు లేకుండా ఒరిజినల్ మార్కులతో కౌన్సెలింగ్‌కు వెళ్లొచ్చని పేర్కొంది. ఇక, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. వెబ్ కౌన్సెలింగ్‌పై స్టే ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. కౌన్సెలింగ్ యథాతథంగా ఉంటుందని చెప్పిన ధర్మాసనం.. ఈ పిటిషన్లపై రెండు వారాల్లోగానే సమాధానం చెప్పాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కి నోటీసులు జారీ చేసింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. జులై 6వ తేదీ నుంచి నీట్ కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే 'ఫిజిక్స్ వాలా' విద్యాసంస్థ వ్యవస్థాపకుడు అలఖ్ పాండే దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ విద్యార్థులకు ర్యాండమ్‌గా 70 నుంచి 80 మార్కులు కలిపారని అన్నారు. ఇదిలావుంటే నీట్ పై సుప్రీంకోర్టు తీర్పును కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్వాగతించారు. నీట్ లో అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకుంటుందన్నారు. నీట్ పరీక్షలో సమస్యలకు కారణమైన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విషయంలో.. రాజకీయాలు చేయొద్దని సూచించారు. 24 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షకు రాశారని చెప్పారు. వీరిలో 15వందల 63 మంది విద్యార్థులకు సంబంధించిన సమస్యను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. దేశంలో నీట్, ఏఇఇ, తదితర పరీక్షలను విజయవంతగా నిర్వహిస్తోందన్నారు

మరోవైపు 15వందల 63 మంది విద్యార్థుల గ్రేస్ మార్కులను తొలగిస్తున్నట్లు తెలిపింది. వీరికి జూన్ 23న మళ్లీ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపింది. మళ్లీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఈమెయిల్, మెసేజ్ ల ద్వారా సమాచారం అందిస్తామని తెలిపింది

# పాఠ్యపుస్తకాలను వాపస్ తెప్పించడం దారుణం

(మొదటి తరువాయి)

చూసి నేర్చుకోవాలని రేవంత్‌కు సబిత చురకలంటించారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు తెలుగు పాఠ్యపుస్తకాల్లో కేసీఆర్ పేరు ఉండడంతో ఆ పుస్తకాలను తిరిగి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలపై సబిత స్పందించారు. కేసీఆర్ ఫొటో, కేసీఆర్ గుర్తు తొలగించాలనే ఆలోచనను పక్కన పెట్టి పాలనపై దృష్టి పెట్టాలని రేవంత్‌కు సబిత సూచించారు. ఆరు నెలలైనా ఈ ప్రభుత్వం పాలనపై దృష్టి సారించలేదు అనడానికి ఈ వ్యవహారమే ప్రత్యేక నిదర్శనం. తమిళనాడులో స్టాలిన్ ముఖ్యమంత్రి కాగానే జయలలిత ఫొటోతో ఉన్న బుక్స్, బ్యాగ్స్‌ను యథావిధిగా విద్యార్థులకు ఇచ్చి తమ హుందాతనాన్ని చాటుకున్నారు. పక్క రాష్ట్రం సీఎం చంద్రబాబు.. జగన్ బొమ్మతో గల కిట్లను పంపిణీ చేయాలని, ప్రజా ధనం వృథా చేయకండని ఆదేశించి ఎంతో హుందాగా వ్యవహరించారు. మరి మీ హుందాతనం ఎక్కడికి పోయిందని రేవంత్‌ను నిలదీశారు. విద్యార్థులకు ఇచ్చిన బుక్స్‌లో కేసీఆర్ పేరు ఉందని, బుక్స్ వెనక్కి తెప్పించడం, ఆ పేజీలను చింపేయడం, ఆ పేజీలపై మరో పేజీ అతికించడం సమంజసమా..? ఈ అనాలోచిత చర్యల వల్ల ప్రజాధనం వృథా కాదా..? చింపేసిన పేజీల వెనుకాల వందేమాతరం, జనగణమన గేయాలు, ప్రతిజ్ఞలు ఉన్న పట్టింపు లేదా..? కేసీఆర్ మీద కోపంతో జాతీయ గీతాన్ని కూడా అవమానిస్తారా..? ఈ ప్రభుత్వానికి ఇది తగునా..? అని సబిత ప్రశ్నించారు. తాము పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ ఆలస్యంగా అందించే సంస్కృతికి ముగింపు పలికి, ఆరు నెలల ముందు నుంచే ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లి వాటిని విద్యార్థులకు అందించే ప్రయత్నం చేశామని సబిత గుర్తు చేశారు. తాము ఏటా 23 లక్షల మంది విద్యార్థులకు రూ. 108 కోట్లు వెచ్చించి రెండు జతల యూనిఫామ్స్, రూ. 200 కోట్లు వెచ్చించి 1.90 కోట్ల ఉచిత పుస్తకాలను ముద్రించి సకాలంలో అందించామన్నారు. ఇక రాష్ట్రంలో తొలిసారిగా ఏ ప్రభుత్వం చేయని విధంగా రూ. 34.70 కోట్లతో 11.27 లక్షల మందికి వర్క్ బుక్స్, రూ. 56.24 కోట్లతో 12.30 కోట్ల ఉచిత నోట్ బుక్స్ పంపిణీకి శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. విద్యార్థులందరికీ తాము జూన్ 12వ తేదీనే యూనిఫామ్స్, పుస్తకాలు అందజేశాం. ఈ ఏడాది బుక్స్‌తో పాటు బ్యాగ్స్ ఇవ్వమని కేసీఆర్ ఆదేశంతో విద్యాశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటికైనా హుందాగా ప్రవర్తించండి. పాలన మీద దృష్టి పెట్టమని ఈ ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను అని సబిత పేర్కొన్నారు. ఇకపోతే సీఎం రేవంత్ సర్కార్ సంకుచిత రాజకీయాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు అన్ని తెలుగు పుస్తకాల్లోని ముందుమాటలో కేసీఆర్ పేరుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేకపోతుందన్నారు. ఇప్పటికే విద్యార్థులకు పంపిణీ చేసిన 2 కోట్ల పుస్తకాలను మళ్లీ వెనక్కి తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై దేశపతి శ్రీనివాస్ స్పందించారు. 2014లో కొత్త పుస్తకాలు రూపొందించలేదు.. పాత పుస్తకాలనే కొనసాగించాం. ఒక్క సంవత్సరం పాటు అవే పుస్తకాలను విద్యార్థులు చదువుకున్నారు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఉన్న సిలబస్‌నే చదువుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఎడిటర్లు, సీఎం, విద్యాశాఖ మంత్రి పేర్లు యథావిధిగా ఉన్నాయి. ముందుమాటలో కేసీఆర్ పేరు ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ఓర్వలేకపోతోంది. దాదాపు 2 కోట్లకు పైగా పుస్తకాలు వాపస్ తెప్పించినట్లు వార్తలు వినిపిస్తున్నాయని దేశపతి పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ ముందుమాట కోసం కొత్త పుస్తకాలను ముద్రించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తప్ప ఒరిగేదేమీ లేదు. అనవసరపు నిర్ణయాలతో ప్రజా ధనం దుర్వినియోగం చేయొద్దు. ఇప్పుడున్న పుస్తకాలు మార్చే అవకాశం లేదు. మార్చాలంటే కొత్త కమిటీ ఏర్పాటు చేయాలి. ఇప్పటికిప్పుడు కొత్త కమిటీ ఏర్పాటు చేయడానికి సమయం లేదు. వచ్చే ఏడాది పుస్తకాలు మార్చుకోవచ్చు.. అప్పుడు మీ పేర్లు పెట్టుకోవచ్చు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొంచపు బుద్ధి ఉంది. విగ్రహాలు మార్చుడు, గుర్తులు మార్చుడు అనే ధోరణిలో ఉన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం సంకుచిత దృక్పథం వల్ల ప్రజా ధనం వృథా అవుతోంది. రేవంత్ రెడ్డి మాకు భేషజాలు లేవని అంటాడు మరి ఆయన చేసేది ఏంటి..?

# తెలంగాణలో పాఠ్యపుస్తకాలు వెనక్కు

(మొదటి తరువాయి)

వీటిలో ముందుమాట మార్చకుండా ముద్రించింది. ఇది వివాదాస్పదం కావడంతో వాటిని వెనక్కి తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది.

# కెసిఆర్‌పై ఇడి కేసు నమోదు

(మొదటి తరువాయి)

కూడా వచ్చినట్లు చెప్పారు. గొర్రెల కొనుగోలు వ్యవహారంలో ఈడీ ఈ కేసు నమోదు చేసిందని వ్యాఖ్యలు చేశారు. మెదక్ పట్టణ కేంద్రంలో జరిగిన దిల్ సే ములాఖాత్ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం హవెలి ఘన్పూర్ మండలం ముత్తాయిపల్లి శివాలయంలో కూచానపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో రఘునందన్ రావు పూజలు చేశారు. తర్వాత మెదక్ పట్టణంలో పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కు తీర్చుకున్నారు.

# ఎక్సైజ్ శాఖలో ఏం జరుగుతోంది?

(మొదటి తరువాయి)

శాఖపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనున్నట్టు సమాచారం. గత కొన్ని రోజులుగా అబ్కారీ శాఖలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. స్వయంగా ఆ శాఖ మంత్రికే తెలియకుండా విధాన పరమైన నిర్ణయాలు జరిగిపోతున్నాయనే ప్రచారం నెలకొంది.. కొత్త బ్రాండ్లకు అనుమతులిచ్చే తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రభుత్వానికి తెలియకుండానే ఇతర రాష్ట్రాల కంపెనీలను ప్రవేశ పెడుతున్నదా? ఇందులో ఎవరి ప్రమేయముంది? ఎందుకు చేస్తున్నారు? అంటూ ప్రతిపక్షాలతో పాటు అధికార పక్షంలోని ఓ వర్గం నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. అనుమతులు పొందిన సదరు కంపెనీలపై దేశ వ్యాప్తంగా అనేక ఆరోపణలున్నాయనీ, రాష్ట్రాల ఖజానాలకు గండికొడుతూ, ప్రభుత్వ సంస్థల వద్ద రుణాలను తీసుకొని ఎగ్గొడుతూ, కల్తీ మద్యం వ్యాపారం చేశాయని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సదరు కంపెనీలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమైంది. నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీ కంపెనీకి మద్యం సరఫరా చేసేందుకు అనుమతిచ్చామని ఎక్సైజ్ శాఖ మంత్రి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. డిమాండ్, సప్లరును బట్టి కొత్త కంపెనీలకు బెవరేజ్ కార్పొరేషన్ లిమిటెడ్ అనుమతులను మంజూరు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. అప్పటికే జరగరాని నష్టం జరిగి పోయింది. మద్యం విషయంలో గత సర్కార్ దారిలోనే కాంగ్రెస్ నడుస్తున్నదనే వాదన ప్రజల్లోకి బలంగా వెళ్లింది. ఈ నేపథ్యంలో అబ్కారీ శాఖలో జరుగుతున్న పరిణామాలపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.

# దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం

(మొదటి తరువాయి)

ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. దిల్లీలో గురువారం ఆయన కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మనం ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటున్నాం. రానున్న రోజుల్లో దిగుమతి తగ్గించి దేశీయంగా ఉత్పత్తి పెంచుతాం. ఖనిజాల అన్వేషణ, తవ్వకాల ద్వారా ఉపాధి కల్పనకు కృషి చేస్తాం. బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖల అధికారులు ఒక బృందంగా నిబద్ధతతో పనిచేస్తాం కిషన్‌రెడ్డి చెప్పారు. బొగ్గు, గనుల శాఖ మంత్రి తనకు ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు అప్పగించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దేశంలో విద్యుత్ లేకుండా, ఏ పని కూడా కాదని.. విద్యుత్ కోతల కారణంతో అనేక మంది రైతులు దేశంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మోదీ వచ్చిన తర్వాత విద్యుత్ కష్టాలు లేవన్నారు. పవర్ మినిస్టీ, రైల్వే మినిస్టీ, పర్యావరణ శాఖలకు, బొగ్గు గనుల శాఖకు అనుబంధం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. అన్ని మంత్రిత్వ శాఖలను కలుపుకొని ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో మనకు కావాల్సిన బొగ్గును మనం ఉత్పత్తి చేసుకుంటామని వెల్లడించారు. ఉపాధి అవకాశాలు పెంచడంపై నిర్ణయాలు తీసుకుంటామన్నారు. భారత్ మూడో ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు అందరం పని చేయాలన్నారు.

# ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న ప్రమాణం

## –ప్రమాణం చేయించిన చైర్మన్ గుత్తా

ప్రజా స్వేచ్ఛ–హైదరాబాద్,

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రమాణ స్వీకారం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో ప్రమాణం చేశారు. మండలి చైర్మన్ ఛాంబర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు ఏ పదవి చేయలేదని తనను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిపించిన అందరికి దన్యవాదాలని అన్నారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసిన గ్రాడ్యుయేట్లందరికి ధన్యవాదాలని బాధ్యత గలిగిన వ్యక్తిగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణా రావు, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంఛార్జి దీపా దాస్ మున్షీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ దందా ఆగేదెన్నడు...?





-ఇష్టా రాజ్యంగా పెంచుతున్న ఫీజులు...
-చోద్యం చూస్తున్న విద్యా శాఖ అధికారులు...
-పాఠశాలల్లోనే పుస్తకాలు కొనాలని ఒత్తిడి...
-విద్యా హక్కు చట్టం 2009 ఏమాయే...
-ఫీజులు పెరిగినా టీచర్ల జీతాలు అంతంత మాత్రమే...
-తెలంగాణ టీచర్ ప్రైవేట్ ఫోరమ్

ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/హనుమకొండ : ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు ఉండవని,ఉపాధ్యాయులు తక్కువ సంఖ్యలో ఉంటారని,తమ పిల్లవాడి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టరనే మానసిక ఆలోచనతో సామాన్య తల్లి దండ్రులు ఎంతో కష్టపడి ,తమకంటే గొప్ప స్థాయిలో తమ పిల్లలుండాలనే ఉద్దేశ్యంతో ప్రయివేటు పాఠశాలకు పంపిస్తే,వారి రక్తాన్ని కార్పొరేట్ యాజమాన్యాలు జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నారని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్ ధ్వజమెత్తారు.విద్య అందరికీ అవసరం అని,ఆ అవసరం కోసం తల్లిదండ్రులు ఏమైనా చేస్తారని ,ఒక అవకాశ వాదంతో , ప్రైవేట్ యాజమాన్యాలు విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నాయి.పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బెల్టులు ఆఖరికి షూ కూడా మా పాఠశాల్లో కొనాలని ఒత్తిడి చేస్తూ, సగటు మధ్య తరగతి ప్రజల కష్టాన్ని జలగల్లా పిలుస్తుంటే ,విద్య శాఖ అధికారులు మాత్రం తమకేమీ తెలియదు అన్నట్లు చోద్యం చూస్తూ,కేవలం ప్రెస్ నోట్ లకే ప్రాధాన్యం ఇస్తూ,చరవాణి లో సంప్రదిస్తే అందుబాటు లో లేకపోవడం,ఒక వేళ ఉన్నా యాజమాన్యాలకు వంత పాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంటే అర్థం చేసుకోవచ్చు,వారి మధ్యల ఉన్న సఖ్యత,అవినాభావ ఆర్థిక సంబంధం,విద్య హక్కు చట్టం 2009 ఏమైంది,ఫీజుల నియంత్రణ కోసం వేసిన చట్టాలు ఏవి,జీవో ఎం ఎస్ నంబర్ 1 1994 ప్రకారం వసూలు చేసిన ఫీజులో సగం టీచర్లకు జీతాల రూపంలో చెల్లించాలి.ఎన్ని ప్రభుత్వాలు మారిన టీచర్ల జీవితాలు మాత్రం మారక పోగ, యాజమాన్యాల ఆర్థిక దోపిడీ ఎక్కువవుతుంది. ప్రైవేట్ యాజమాన్యాలకు అండగా అటు ప్రభుత్వం, ఇటు విద్యా శాఖ అధికారులు తోడు గా ,అండగా ఉండటం తో వాళ్ల అరాచకాలకు అంతులేకుండా పోతుందన్నారు.. ఆర్టీఏ అధికారులు సైతం ప్రతీ సంవత్సరం వెహికల్ యొక్క నాణ్యత,వాటి సామర్థ్యత,వాహనం లో ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలి ,అనే కనీస జాగ్రత్త లు తీసుకోకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.స్థానిక విద్యా శాఖ అధికారులకు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ తరపున ఎన్ని సార్లు వినతి పత్రం ఇచ్చినా,నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించే తీరు హాస్యాస్పదం అన్నారు.వేసవి కాలం లో వేతనం ఇవ్వక,ఏప్రిల్ లో చివరి 7 రోజులు కూడా వేతనం చెల్లించకుండా, ఈపి ఎఫ్, , పీ ఎఫ్,కనీసం గుర్తింపు కార్డు ఇవ్వక, అనుమతి లేని,యాజమాన్యాలు ప్రైవేట్ టీచర్ యొక్క శ్రమ ను దోపిడీ చేస్తూ,జీవోలను తుంగ లో తొక్కుతూ,అటు రాజకీయ నాయకుల అండతో,ఇటు విద్యా శాఖ అధికారుల అండదండలతో ఇష్టా రీతిన వ్యవహరిస్తూ, విద్యార్థులను,వాళ్ళ తల్లిదండ్రుల ను సైతం ఇంతగా దగా,మోసం చేస్తుంటే,చాలా కలతగా ఉందన్నారు,ఇప్పటికైనా కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫీజుల నియంత్రణ చట్టం,టీచర్ల వెతలు, వేతనాల విషయాల్లో దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.లేని పక్షాన తెలంగాణా ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ తరపున విద్యా శాఖ అధికారుల కార్యాలయాల ముట్టడి, సంబంధిత పాఠశాలల ముందు ధర్నా , ఆందోళన కార్యక్రమాలు చేడతామని హెచ్చరించారు.

## గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/వరంగల్ : ఐనవోలు మండలం నందనం గ్రామానికి చెందిన గడ్డం అశోక్ గౌడ్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడంతో తీవ్ర గాయాలయ్యాయి.విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ తెలంగాణా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అశోక్ గౌడ్ ను పరామర్శించారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ అశోక్ గౌడ్ కు ఎక్సయిస్ శాఖ ,బీసీ కార్పొరేషన్ నుండి ఎక్స్ గ్రేషియా,హాస్పిటల్ ఖర్చుల కొరకు దరఖాస్తు చేయడం జరుగుతుందన్నారు.గత ఆరు నెలలుగా గాయపడిన,చనిపోయిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా,హాస్పిటల్ ఖర్చులు చెల్లించడం లేదన్నారు.ఇప్పటికైన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ ను నియమించాలని, కార్పొరేషన్ కు 500 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.అశోక్ గౌడ్ ను పరా మర్శించిన వారిలో కక్కేర్ల మల్లికార్జున్ గౌడ్, దొమ్మటి శ్రీనివాస్, దొమ్మటి రాజు గౌడ్,శంకరయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## జలదుత్ యాప్ ద్వారా ఫోటో క్యాప్చర్ చేస్తున్న ఉపాధి సిబ్బంది



ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని గ్రామాల్లో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పై అధికారుల అదేశానుసారం జలదుత్ యాప్ ద్వారా భూమిలో నీటిమట్టం స్థాయి ఏవిధంగా ఉందో తెలుసుకోవడానికి గ్రామానికి రెండు లేదా మూడు బావుల ఫోటోలు క్యాప్చర్ చేయడం జరుగుతుంది.గురువారం రోజు సింగారం గ్రామంలో ఉపాధి హామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సుంకరి శ్రీనివాస్ గౌడ్ జలదుత్ యాప్ ద్వారా బావుల్లోని నీటిమట్టం ఏస్థాయిలో ఉన్నాయి అని ఫోటో క్యాప్చర్ చేయనైనది. ఆయాగ్రామాల్లోని ఏఫ్ఏలు జలదుత్ యాప్ ద్వారా నీటి మట్టం స్థాయిలను క్యాప్చర్ చేశారు.

## జిల్లా పరిషత్ కార్యాలయంలో15వ ఆర్థిక సంఘం నిధుల మంజూరు పనుల ప్రగతిపై సమీక్షించిన జడ్పీ చైర్మన్



ప్రజా స్వేచ్ఛ, ఆలేరు ఆర్సీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి జిల్లా పరిషత్తు 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి మంజూరు కాబడిన పనులు, పెండింగ్ లో ఉన్న పనులు మరియు ప్రగతిలో ఉన్న పనులపై పంచాయతీ రాజ్ మరియు ఆర్ డబ్ల్యు ఎస్ శాఖకు సంబంధించిన ఈఈలు, డిప్యూటీ ఈఈలు మండల ఏఈలతో సమీక్ష సమావేశము నిర్వహించి, ఇట్టి పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించినారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎన్ శోభారాణి, ఉపముఖ్య కార్య నిర్వహణ అధికారి డి విష్ణువర్ధన్ రెడ్డి ,ఈఈలు, డిప్యూటీ ఈఈలు మరియు మండల ఏఈలు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన వరికేల కిషన్ రావు



ప్రజా స్వేచ్ఛ /నడికూడ: నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నాగూర్ల రాజీవ్ మనవరాలు లహసి కి నూతన ఫల వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ఎంపి జిల్లా అధ్యక్షులు సంతోష్, సురావు బాపూరావు, వరికిల రాజు, సురావు, కిషన్ రావు వెంకటేశ్వర్లు, నరేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- రాష్ట్రంలోనే పాలకుర్తి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ తీర్చిదిద్దుతాం...
-సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి...





ప్రజా స్వేచ్ఛ/హైదారాబాద్ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పాలకుర్తి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని విన్నవించుకున్నారు.గురువారం హైదరాబాదులో ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షిని వేరు వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్లను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలి, ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలను మంజూరు చేయాలి, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించి, నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు అధిక నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరామని తెలిపారు. నియోజకవర్గంలో పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ పనులు పూర్తి కాకపోవడంతో గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా రైతులు నష్టపోయారని తెలిపారు. పాలకుర్తి ,చెన్నూరు రిజర్వాయర్ పనులను పూర్తి చేయాలని సీఎంను కోరడంతో సానుకూలంగా స్పందించారని అన్నార మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తప్పిదాల వల్ల పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలు లేకపోవడంతో విద్యార్థులు అనేకమంది నష్టపోయారని, విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో పాలకుర్తిలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలు మంజూరు చేయాలని సీఎం ను కోరామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో విద్య ,వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టిని కేటాయించాలని కోరామని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి

## ఫోటోగ్రాఫర్ లింగస్వామి దాడి చేసిన నిందితులను వెంటనే శిక్షించాలి







ప్రజా స్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి మిర్యాలగూడ టౌన్ లో గాంధీ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం, మరియు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ,యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం ఫోటోగ్రాఫర్ పులిమోని లింగస్వామిపై సోమవారం రోజున జరిగిన దాడిని ఖండిస్తూ మిర్యాలగూడ టౌన్ ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ వద్ద నల్ల బ్యాడ్జీలతో జాతీయ రహదారిపై నిరసన, మరియు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మాట్లాడుతూ ఫోటోగ్రాఫి వృత్తిలో ఉన్న తమని సెల్ ఫోన్ లో చిత్రీకరించలేదని దాడి చేయడం హేయమైన చర్యని మండిపడ్డారు.భవిష్యతులో ఇలాంటి దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలన్నారు.అదేవిధంగా ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్ లింగస్వామికి ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ ఫొటోగ్రఫీ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా అండగా నిలబడాలని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఫోటోగ్రాఫర్లందరూ ఐకమత్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంధం నాగరాజు, సిరిమల్లె వెంకన్న, వసంతచారి, సంఫీవెంకన్న, జలనీలరాజశేఖర్, పురంజానయ్య, కొత్తపల్లిసైదులు, పందిరిలక్ష్మణ్, సంతోష్ రెడ్డి, నాగార్జున , నోములశ్రీను ,వంశీ,ప్రభు, అన్వర్, దినేష్ ,సాయి, సురేష్ ,ఖాసీం, రమేష్, అంజి, ప్రవీణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి.

## –జిల్లా కలెక్టర్ అద్వైత్ కూమార్ సింగ్



**మహబూబాబాద్/ప్రజా స్వేచ్ఛ**

ఈ నెల 17న బక్రీదు పండుగ సందర్భంగా మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో, చట్టానికి లోబడి పండుగను జరుపుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, సంబంధిత జిల్లా అధికారులు, ముస్లిం మతపెద్దలతో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలుగ చేయకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు.ప్రత్యేక పారిశుద్ధ్యం అలాగే అవసరమైన నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, వేస్ట్ ను దూరంగా జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలని, పండుగ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ల పరిధిలోని ఈద్గాల వద్ద శానిటైజేశన్, లైటింగ్, మంచినీటి సౌకర్యం వంటి వాటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు . ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, మైనారిటీ అధికారి శ్రీనివాస్, మహబూబాబాద్, తొర్రూరు,డోర్నకల్,మరిపెడ మునిసిపల్ కమిషనర్లు, రవీందర్, శాంతి కుమార్, నరేష్ రెడ్డి, వెంకటస్వామి, పోలీసు శాఖ అధికారి ముస్లి మత పెద్దలు పాల్గొన్నా రు.

# పెండింగ్ లో ఉన్న తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి





## –సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి.

**ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/నూగూరు వెంకటాపురం:-**

పెండింగ్ లో ఉన్న తునికాకు బోనస్ సొమ్ములు వెంటనే ఇవ్వాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు చెల్లించాల్సిన బోనస్ సొమ్ములు వెంటనే చెల్లించాలని కోరుతూ గురువారం వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన 30 గ్రామాల తునికాకు కార్మికులు వందల సంఖ్యలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అటవీశాఖ డివిజన్ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తునికాకు కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అటవీశాఖ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ 2016 నుంచి తునికాకు కార్మికులకు చెల్లించాల్సిన బోనస్ సొమ్ములు ఇంతవరకు చెల్లించడంలో స్థానిక అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో సిపిఐ ఎం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో బోనస్ చెల్లింపుల్లో జరుగుతున్నా జాప్యం జిల్లా అటవీ శాఖ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎకౌంట్లో తప్పులు, ఐఎఫ్ఎస్సి కోడ్ మారడం వల్ల కొందరి అకౌంట్లో తుని కాకు బోనస్ సొమ్ములు జమ కాలేదు అని సరిచేసి తునికాకు బోనస్ సొమ్ములుజమ చేస్తామని హామీని ఇచ్చారు. హామీ ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు తునికాకు కార్మికులకు కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో నేటికీ బోనస్ సొమ్ములు జమ కాలేదన్నారు. ఈ ఏడాది తునికాకు సేకరించిన కార్మికులకు నెలగడుస్తున్న ఇంతవరకు కార్మికులకు సొమ్ములు చెల్లించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారన్నారు విషయాన్ని జిల్లా అటవీ శాఖ అధికారి దృష్టికి ఫోన్లో తీసుకువెళ్లడంతో. రేపు గ్రామానికి ఒకరు చొప్పున డివిజన్ అటవీశాఖ కార్యాలయానికి రావాలని, వారి సమక్షంల బోనస్ సొమ్ములు చెల్లింపులపై చర్యలు తీసుకుంటామని హామీని ఇవ్వడంతో ధర్నాను విరమించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి, గ్యానం వాసు, జిల్లా కమిటీ సభ్యులు వంకా రాములు,, కుమ్మరి శ్రీను, నాయకులు దామోదర్, కట్ల నరసింహ చారి, 30 గ్రామాల తునికాకు కార్మికులు పాల్గొన్నారు.




# ఎంపీ డా.కడియం కావ్యను కలసిన అనాథ ఆశ్రమం చిన్నారులు



**ప్రజా స్వేచ్ఛ/హన్మకొండ**

హన్మకొండ అతిథి దివ్యాంగుల ఆశ్రమం చిన్నారులు గురువారం రోజు కనకదుర్గ కాలనీలోని వారి నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆప్యాయంగా పలకరించిన ఎంపీ డా. కడియం కావ్య, శాసనసభ్యులు కడియం శ్రీహరి వారితో కొద్ది సేపు ముచ్చటించారు. చిన్నారుల ఆరోగ్యంతో పాటు వారి చదువు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లను ప్రారంభించిన ఆలేరు ఎంపీపీ దూసరి అంజనేయులు గౌడ్



**ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న సహకారంతో డిఎంఎఫ్టీ నిధుల నుండి మంజూరు అయినా సీసీ రోడ్లను గురువారం రోజు ప్రారంభించిన ఆలేరు మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు దూసరి ఆంజనేయులు గౌడ్. ఇట్టి కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రారాజు వెంకటేశ్వరరాజ్ స్థానిక ఎంపీటీసీ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రేణుక డబల్ బెడ్రూం గృహప్రవేశానికి హాజరైన తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





**ప్రజా స్వేచ్ఛ , ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో రేణుక నూతన గృహంలో రెండు పడకగదుల (డబల్ బెడ్ రూమ్)గృహప్రవేశం మరియు సత్యనారాయణ వ్రతం పూజలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యేని చూసి స్థానిక ప్రజలు వచ్చి అక్కడ ఉన్న డ్రైనేజీ సమస్యని వారి దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని స్టానిక ప్రజా ప్రతినిధులకు చెప్పడం జరిగింది. వారి వెంట భారస పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మొరిగాడి వెంకటేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, ఆంజన్ కుమార్, దయ్యాలా సంపత్, ఫయాజ్, మరియు డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# యువకులకు క్రికెట్ కిట్ అందజేసిన బాలు యాదవ్



**ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంముల్కలపల్లీ గ్రామంలో గురువారం రోజు యువకులకు క్రికెట్ కిట్ అందజేసిన యూత్ కాంగ్రెస్ తుర్కపల్లి మండల అధ్యక్షుడు బాలు యాదవ్. ఈ సందర్భంగా బాలు యాదవ్ మాట్లాడుతూ క్రీడలు యువకులకు ఎంతో అవసరమని యువకులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన కుమార్, వల్లపు రాజు, తునికి మధుకర్, గుండెబోయిన మహేష్, రాసాల రాజశేఖర్, మల్లెబోయిన మహిపాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీతారామ పరిశీలనలో రాష్ట్ర మంత్రుల బృందం.

**-సీతారామ ప్రాజెక్ట్ క్షేత్ర పరిశీలనను గురువారం మంత్రుల బృందం చేపట్టింది.**





ప్రజా స్వేచ్ఛ /భద్రాద్రి ప్రతినిధి /

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర నీటిపారుదల, ఆహారం పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మవారి పల్లి గ్రామంలోని సీతారామ ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటరీ వద్దకు హెలికాప్టర్లో చేరుకుని సీతారామ ప్రాజెక్టు వ్యూ పాయింట్ సందర్శించి, ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. వ్యూ పాయింట్ వద్ద సాగునీటి అధికారులు ఏర్పాటుచేసిన సీతారామ ప్రాజెక్ట్ ఫోటో ప్రజెంటేషన్ ను మంత్రుల బృందం తిలకించింది. ఇప్పటివరకు పూర్తయిన సీతారామ ప్రాజెక్టు పనుల వివరాలను డిప్యూటీ సీఎం, మంత్రులకు సాగునీటి పారుదల శాఖ అధికారులు వివరించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పంప్ హౌజ్ -1 వద్దకు చేరుకుని పంప్ హౌస్ పనులను పరిశీలించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌజ్ -1 కంట్రోల్ రూమ్ లో పవర్ సప్లై ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రులతో కలిసి ప్రారంభించారు. అనంతరం సీతారామసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వి.కే. రామారం గ్రామం వద్ద ఉన్న పంప్ హౌజ్- 2 పనులను మంత్రుల బృందం పరిశీలించింది. అక్కడి నుండి అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం పూసగూడెం గ్రామంలోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌజ్ -3 ని సందర్శించి పనులను పరిశీలించారు. కెనాల్ వెంట 63 కిలోమీటర్లు ప్రయాణం చేసిన మంత్రుల బృందం 6 గంటల పాటు సీతారామ ప్రాజెక్టు పనుల పరిశీలించింది. పనుల పరిశీలన అనంతరం ఉపముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్టు పనులు, కొనసాగుతున్న కెనాల్స్ పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావడానికి కావలసిన నిధులు, ఎదురవుతున్న సమస్యలను ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రులకు వివరించారు. సమీక్ష లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి ఎన్కూరు లింకు కెనాల్ ను పూర్తి చేసి లక్షా ఇరవై వేల ఎకరాలకు గోదావరి నీళ్లను అందిస్తుందని తెలిపారు. కేవలం రూ. 2654 కోట్లతో పూర్తయ్యే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను సీతారామ ప్రాజెక్టుగా రీ డిజైన్ చేసి 20 వేల కోట్ల రూపాయలకు గత ప్రభుత్వంలో పెంచారన్నారు. దశాబ్ద పాలనలో సీతారామ ప్రాజెక్టుపై ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టిన గత ప్రభుత్వం ఒక్క ఎకరానికి కూడా తాగునీరు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షలు చేశామన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడానికి సమీక్షంచమన్నారు. సీతారామ ప్రాజెక్టు కు ఎన్ఎస్పిఎల్ కెనాల్ కు లింకు చేయడానికి 9 కిలోమీటర్లు ఉన్న ఎన్కూర్ లింక్ కెనాల్ ను పూర్తి చేయడానికి 72 కోట్లు రూపాయలు మంజూరి చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముందు ఈ పనులను సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వైరాకు వచ్చి శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా పంప్స్ ట్రయల్ రన్ చేయడానికి కావలసిన పవర్ సప్లై కోసం నిధులు ఇచ్చామన్నారు. పంప్స్ ట్రయల్ రన్ ప్రాసెసింగ్ కొనసాగుతుందని చెప్పారు. ఎన్కూర్ లింకు కెనాల్ ను రాజీవ్ కెనాల్ గా నామకరణం చేస్తున్నట్టు వెల్లడించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌజ్ 1, 2, 3 డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ పనులు తొందరలోనే మొదలు పెడతామని వెల్లడించార సమీక్ష లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కాలేశ్వరం ప్రాజెక్టుకు 90400 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కేవలం 93000 ఎకరాల కొత్త ఆయకట్టు మాత్రమే సాగులోకి తీసుకువచ్చిందని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు 27 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గత ప్రభుత్వం ఒక ఎకరం కూడా కొత్త ఆయకట్టు తీసుకురాలేదన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 9000 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఒక ఎకరం కొత్త ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం మొదలుపెట్టిన ఏ సాగునీటి ప్రాజెక్టులను 10 సంవత్సరాల పాలనలో పూర్తి చేయలేదని అన్నారు. తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో సాగునీరు ఇవ్వడానికి ఇరిగేషన్ శాఖ ప్రణాళికను తయారు చేసుకొని ముందుకు పోతున్నదని వివరించారు. 2000 కోట్లతో పూర్తయి రాజీవ్ సాగర్ ను సరైన కారణం లేకుండా రీ డిజైన్ చేసి 20 వేల కోట్ల రూపాయలకు గత ప్రభుత్వం పెంచడం వెనుక ఆంతర్యం ఏంటో ప్రజలకు అర్థం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం గోదావరి నది జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీసుకొచ్చి సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రీడిజన్ పేరిట తప్పుడు నిర్ణయం తీసుకొని రాష్ట్రానికి హార్దిక భారం మోపినప్పటికీ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు సీతారామ ప్రాజెక్టు పూర్తి కావడానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కేంద్ర పర్యావరణ శాఖలో ఉన్న స్ట్రీలను తొలగించి పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు రైతులకు మేలు జరిగే విధంగా భారీ మధ్య చిన్న తరహా సాగునీటి పెండింగ్ ప్రాజెక్టును ఖమ్మం జిల్లాలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, 1997- 98 లో దుమ్ముగూడెం ప్రాజెక్టు పేరున ప్రారంభమై, రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇందిరా రాజీవ్ ప్రాజెక్టుగా మారి, ఇప్పుడు సీతారామ ప్రాజెక్టుగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో 400 కోట్లతో ప్రారంభించిన పనులను బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట రీ డిజైన్ చేసి ఖర్చును 20 వేల కోట్లకు పెంచిందని, కానీ పనులు పూర్తి చేయలేదని అన్నారు. ఇప్పటివరకు ఒక ఎకరానికి కూడా నీరు అందజేయలేదన్నారు. నేటి వరకు 9,000 కోట్ల పని పూర్తయిందని, సాంకేతిక పరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గానికి కొత్త ఆయకట్టు పెరిగేలా కృషి చేస్తామన్నారు. రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఆలోచన లేకుండా ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్యమైన పనులు పూర్తి చేయకుండా నిధులు ఖర్చు చేయడంతో పరిస్థితి బూడిదలో పోసిన పన్నీరులా మారిందన్నారు. గోదావరి నీళ్లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1,20,000 ఎకరాల ఆయకట్టు, నాగార్జునసాగర్ కాల్వ కింద నీరు అందేలా ప్రయత్నిస్తామన్నారు. ఉమ్మడి జిల్లా రైతులకు న్యాయం చేసేందుకే నలుగురం మంత్రులం వచ్చామన్నారు. ప్రణాళిక బద్ధంగా పనిచేసి ఆగస్టు 15 కల్లా జిల్లాలోని రైతులకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ సిబ్బందిని మంత్రి ఆదేశించారు. కొత్తగూడెం,ఇల్లందు, పినపాక నియోజకవర్గాల రైతులకు ఆయకట్టు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు రామసహాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్యే లు పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ నాయక్, కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఇర్రిగేషన్ సిఇ శ్రీనివాస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి.

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



ప్రజా స్వేచ్ఛ న్యూస్

గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ సంబంధిత మండల తహసీల్దార్ లతో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలకై ధరణిలో వివిధ స్టేజీ లలో పెండింగ్ లో ఉన్న ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అన్నారు. వివిధ మాడ్యులల్లో ఉన్న పెండింగ్ రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేదికలు అందజేయాలని, పరిష్కారానికి ఆస్కారం ఉన్న పెండింగ్ సమస్యలను త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా పరిష్కారం కాని వాటి నివేదికలను అందించాలన్నారు. అదే విధంగా తహశీల్దార్ కార్యాలయాల ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లను జాప్యం లేకుండా త్వరగా ఇవ్వాలన్నారు ఈ సమావేశంలో తొర్రూరు ఆర్డీఓ నరసింహారావు, వివిధ మండలాల తహశీల్దార్ లు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి గ్రామస్తులు ఆర్థిక సహాయం



ప్రజా స్వేచ్ఛ /సంగెం

సంగెం మండల కేంద్రానికి చెందిన మెట్టుపల్లి రాజు ఇటీవల ఈనెల 2వ తారీఖున అనారోగ్యంతో మరణించడం జరిగినది .. మరణించిన వెంటనే సంగెం గ్రామానికి చెందిన వ్యక్తి (బొజ్జ సురేష్ ) ఇతరుల సహాయంతో వాట్సప్ ద్వారా మన ఊరు సంగెం అనే గ్రూపులో ఆర్థిక సహాయం కోసం పోస్ట్ పెట్టడం జరిగినది.. పెట్టిన పోస్ట్ కి దాతలు వాట్సాప్ ద్వారా స్పందించి ఫోన్ పే చేసి ఆ నిరుపేద కుటుంబానికి 23000/- రూపాయలు వసూలు చేయడం జరిగినది.... వసూలైన డబ్బులను గ్రామ పెద్దలు,దాతలు, ప్రజా ప్రతినిధుల, ఆధ్వర్యంలో నేడు మెట్టుపల్లి రాజు కుటుంబానికి అందజేయడం జరిగినది... మంచి మనసున్న గొప్పవారు మంచి హృదయంతో ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు... ఇ కార్యక్రమంల సంగెం యూనియన్ బ్యాంక్ మేనేజర్ అనిల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, సీనియర్ నాయకులు కందకట్ల నరహరి,సంగెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు,ఎస్సి సెల్ గుండేటి రాజ్ కుమార్, బొజ్జ సురేష్, ఆగపాటి రామకృష్ణ, గుండేటి రాజేష్, చెలకలపల్లి అనిరుద్, పొలబోయిన శ్రీనివాస్, తాటికొండ సాయి, పులి రాజశేఖర్, మెట్టుపల్లి పవన్ కార్తీక్, అశోక్,వద్దూరి శీను,లవ్ కుమార్,తదితరులు మరియు దాతలు పాల్గొన్నారు..

## భూపాలపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం...

**-ఇద్దరు వ్యక్తులు మృతి....**



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/

భూపాలపల్లి జిల్లా: తెలంగాణ జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఓవర్‌టెక్, మద్యం తాగి నడపడం,అతి వేగం తదితర కారణాల వల్ల ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఎందరో అమాయకులు బలవుతున్నారు. కుటుంబాలు చిన్నభిన్నమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భూపాల పల్లిజిల్లా దామరకుంట, విలాసాగర్,గ్రామాల మధ్య గురువారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి దామర కుంట,నుండి గంగారం వైపు బైకుపై వెళ్తున్న అట్ల బాపు, విలాసాగర్ గ్రామానికి చెందిన కాపర బోయిన రాజయ్య అవసరం నిమిత్తము విలాసాగర్ నుండి దామరకుంట వెళుతున్న క్రమంలో రెండు బైకులు ఎదురుగా ఢీకొన్నాయి.దీంతో ఇద్దరు కింద పడి పోగా, వారి వెనకాలే వస్తున్న ఇసుక ట్రాక్టర్ అదుపు తప్పి ఇద్దరు వ్యక్తులపై నుండి వెళ్లిపోవడంతో అట్ల బాపు అక్కడే మృతిచెందగా, తీవ్ర గాయాలతో ఉన్న రాజయ్య ను కాటారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో చనిపోయాడు.సంఘటన స్థలానికి చేరుకున్న కాటారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టాలి.

**-ఫీజుల నియంత్రణపై పాలకులకు చిత్తశుద్ధి లేదు.**
**-కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తెస్తా అని చెప్పి మరిచిపోయింది.**
**-పుట్టగొడుగుల్లా పెరుగుతున్న అనుమతులు లేని కార్పొరేట్ పాఠశాలలు.**
**-సి వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు.**



ప్రజా స్వేచ్ఛ న్యూస్ తొర్రూర్.

కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్ లో జరుగుతున్న దోపిడీని అరికట్టాలి అని ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం సి వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాలోత్ సురేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తొర్రూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ విద్యా శాఖ అధికారుల అలసత్వం వల్ల యాజ మాన్యాలు ఇష్టమొచ్చినట్లు ఫీజులు పెంచుకుంటూ పోతున్నారు. పెరిగే ఫీజులతో పేద విద్యార్థు లకు చదువులు అందని ద్రాక్షలా మారింది. సౌకర్యాలు అంతంత మాత్రమే ఉన్నప్పటికీ ఫీజులు మాత్రం లక్షల్లో వసూలు చేస్తున్నారు.ఫీజుల నియంత్రణ పై పాలకులకు, అధికారులకు చిత్తశుద్ధి లేకపోవడంతో యాజమాన్యాలు ఫీజులు తమ ఇష్టారాజ్యంగ పెంచుతున్నాయి. ఆరు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ కు చట్టం తెస్తామని చెప్పినప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు.రకరకాల పేర్లతో పుట్టుకొస్తున్న పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. అడ్మిషన్ మొదలు టై, బెల్టుల వరకు యాజమాన్యాలు నిర్ణయించిన ధర చెల్లించి కొనుగోలు చేయాల్సిందే వస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి వారి ఆమోదంతోనే ఫీజులను పెంచాలి. కానీ రాష్ట్రంలో ఎక్కడా కూడా పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసిన దాతలు లేవు. ప్రతి పాఠశాలలో విశాలమైన ఆట స్థలం ఉండాలి. కానీ ఎక్కడా నిబంధనలు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. విద్యార్థులకు చదు వులు తప్ప ఆటలు ఆడించిన దాఖలాలు లేవు అని అన్నారు. తొర్రూరు మండల కేంద్రంలో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా కార్పొరేట్ పాఠశాలలు నెలకొల్పుతున్నారని, దీనిపట్ల ఎమ్మెల్యే గారు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సి వై ఎస్ ఎస్ మండల నాయకులు ముఖేష్, నితిన్, జై వీర తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన గ్రామీణ వైద్యుల సంఘం నేతలు

**-ఆర్ ఎం పి అండ్ పి ఎం పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునీర్ అహ్మద్ షరీఫ్**



ప్రజా స్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆర్ఎంపీ పిఎంపి అసోసియేషన్ తరపున ఈరోజు కలవడం జరిగింది వారికి మన విషయాల గురించి వినతిపత్రం అలాగనే అన్ని సమస్యల పైన కూలకుశంగా వివరించడం జరిగింది దానికి ముఖ్య మంత్రి తక్షణమే స్పందించి చీఫ్ సెక్రటరీకి ఆర్ఎంపి పిఎంపీల పైన టిఎంసి దాడులను అరికట్టాలని అలాగని వీలైనంత తొందరలో ఆర్ఎంపీలకు సర్టిఫికెట్ ఇచ్చే విధంగా చూడాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హనుమంతరావు , రాష్ట్ర అధ్యక్షులు నేతి రాజేశ్వరరావు నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రాజు వ్యవస్థాపక అధ్యక్షులు డిఎస్ఎన్ చారి మన జిల్లా నుండి అధ్యక్షులు చెన్న కిష్టయ్య ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ శంకర్ పాల్గొన్నారు

## గూడూరు సిసి ఐలయ్యకు సతివియోగం

**- ఐలయ్య ను పరామర్శించిన డిఆర్డిఎ ఏపీ డి జయశ్రీ**
**-శోకసముద్రంగా మారిన గుండెగ**
**- పూలమ్మ అంతిమయాత్రకు భారీగా తరలివచ్చిన ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు**





ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి/మహబూబాబాద్

గూడూరు మండలంలోని అయోధ్య పురం క్లస్టర్ లో డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న కందిక ఐలయ్య సతీమణి కందిక పూలమ్మ అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతూ ఎంజీఎం ఆస్పత్రిలో బుధవారం రాత్రి మృతి చెందారు. పూలమ్మ మృతి చెందిన సమాచారం అందుకున్న మహబూబాబాద్ డిఆర్డిఏ ఏపిడి జయశ్రీ, హెచ్ ఆర్ డిపిఎం అశోక్ పాల్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు గురువారం పూలమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఐలయ్యను కుటుంబ సభ్యులను ఓదార్చే మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.దహన సంస్కారాల నిమిత్తం ప్రభుత్వం తరపున అందవలసిన ఆర్థిక సహాయాన్ని డి ఆర్ డి ఎ పి డి జయశ్రీ అందజేశారు.ఐలయ్య ఐకెపి క్లస్టర్ కోఆర్డినేటర్ కావడంతో గూడూరు మండలంలోని వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, అధికారులు,మహిళా సంఘాల లీడర్లతో పాటు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంపీటీసీ కత్తి స్వామి,మండల ఎస్టీ సెల్ నాయకులు వంకడోత్ కొమ్మాలు, సెర్ప్ ఐకెపి ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా నాయకులు గుల్లపల్లి శ్రీనివాస్,కందిక రమేష్, గోలి కొమురయ్య, ఆలేటి శ్రీనివాస్, స్త్రీ నిధి ఆర్ఎం మధుకర్, వరంగల్ మహబూబాబాద్ జిల్లా ఏపీఎంలు సీసీలు యాలాద్రి ,కుమారస్వామి, జ్యోతి, రాణి, నలిని, మంజుల ,ఆశ పర్వీన్, సింగారపు బాబు, ఏలియా వివో ఎలా మండల అధ్యక్షురాలు దారం శ్రీలత, మండలంలోని వివిధ గ్రామాల మహిళా సంఘాల వివోఏలు, బంధుమిత్రులు భారీగా తరలివచ్చి అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు తెలిపారు.

## జి యస్ పి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే దీక్షలను సందర్శించిన రాష్ట్ర అధ్యక్షులు.

**-ఆదివాసి భూ సమస్యను జటిలం చేస్తున్న రెవెన్యూ అధికారులు...**




ప్రజా స్వేచ్ఛ వెంకటాపురం:-

వెంకటాపురం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు గురువారం నాటికి 4 వ రోజుకు చేరుకున్నాయి,ఈ యొక్క దీక్ష శిబిరాన్ని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ సందర్శించి మాట్లాడుతూ. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో అడుగడుగునా ఆదివాసి హక్కుల ఉల్లంఘన జరుగుతుందని,ఐటీడీఏ. పరిధిలో గల ఆదివాసి గ్రామాల సమస్యలు మరియు భూ సమస్యలు ఏమాత్రం ఐటీడీఏ పీవోలు పరిష్కారానికి సారవ చూపడం లేదని ఆదివాసులు భూ సమస్యలపై ఉద్యమాలు చేస్తున్న ఐటిడిఏ అధికార యంత్రాంగం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది కాలం గడుస్తున్నా ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్నటువంటి ఆదివాసి సమాజానికి తెలంగాణ వల్ల ఉపయోగం శూన్యమని అన్నారు, గత బిఆర్ఎస్ పాలనలో షెడ్యూల్ ఏరియాను చిన్న భిన్నం చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని దరిద్రపు ధరణి పోర్టల్ ను తీసుకొచ్చి వలస గిరినేతరులకు పట్టాలు కట్టిపెట్టారని ఆదివాసి భూములు సైతం మొత్తం అన్యాక్రాంతం అయ్యాయని ఆరోపించారు. కొత్తగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా కోనేరు రంగారావు గారి కమిటీ సిఫార్సులు గౌరవ ముఖ్యమంత్రివర్యులు తూచా తప్పకుండా ఆ కమిటీ సిఫార్సులపైల్ ను పరిశీలించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలకి న్యాయం జరగదు కాబట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కేంద్ర ప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీని ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఏజెన్సీలో పర్యటిస్తే ఈ ప్రాంతంలో ఆదివాసులు ప్రత్యేకమైన గోండ్వానా దండకారణ్యం రాష్ట్రం కావాలని శ్రీకృష్ణ కమిటీకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు,ఆ కమిటీ రిపోర్ట్ లో ప్రత్యేక ఆదివాసి రాష్ట్రం కోసం రికమండేషన్ చేశారని అన్నారు,కొమరం భీం కాలని ఆదివాసి సమస్యను వెంటనే పరిష్కరించని యడల ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం త్వరలోనే చేపడతామని హెచ్చరించారు.ఈ దీక్ష కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి జిల్లా నాయకులు పూనెం ప్రతాప్ కొమరం భీం కాలని ఆదివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ ఫీజులను దోపిడీని అరికట్టాలి..!

**-అడ్మిషన్ ఫీజు పేరిట 3,500 వసూలు**



ప్రజా స్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ పట్టణంలో విద్యా వ్యాపారం జోరుగా కొనసాగుతున్నప్పటికీ కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం సమావేశంలో యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు.నియోజకవర్గంలో పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ కూడా విద్య శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వారి దోపిడికి అదుపులేకుండా పాఠశాలలో చేరే విద్యార్థి అడ్మిషన్ పేరిట 3,500 రూపాయలు వసూలు చేయడంమే, కాక పాఠశాల ఫీజుల పేరిట లక్షల రూపాయలు దండుకుంటున్నా రు.అంతేకాక వారి పాఠశాలలో చదివే విద్యార్థులక వారి పాఠశాలలలో నే టెస్ట్ బుక్స్ పేరిట పెద్ద మొత్తంలో డబ్బులు విద్యార్థుల తల్లిదండ్రు నుండి వసూలు చేస్తున్నారు విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యల తీసుకోవాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఆర్లపూడి శ్రీనివాస్, చిలక మురళి యాదవ్, సిద్ధం రాజు, నరేష్, గంగాధర్, హరిగౌడ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 186కిలోల గంజాయి పట్టివేత




ప్రజా స్వేచ్ఛ /భద్రాద్రి ప్రతినిధి

75 లక్షల విలువగల 186కిలోల గంజాయిని కొత్తగూడెం 1 టౌన్ ఎస్సై విజయ తన సిబ్బందితో కలిసి కొత్తగూడెం బస్టాండ్ సమీపంలోని అండర్ బ్రిడ్జ్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా పట్టుకున్నారు. ముగ్గురు వ్యక్తులు స్విఫ్ట్ డెజిర్ టీ ఎస్ 17జే 4458 నంబరు గల కారులో అనుమానాస్పదంగా కనిపించగా అట్టి కారును క్షుణ్ణంగా తనిఖీ చేయగా మొత్తం 93 ప్యాకెట్లలో 186 కేజీల బరువు గల 75 లక్షల విలువ గల నిషేధిత గంజాయిని స్వాదీనం చేసుకుని వారిని పట్టుకోవడం జరిగింది.జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి 1టౌన్ పోలీసులు ఇట్టి గంజాయిని పట్టుకోవడం జరిగిందని 1 టౌన్ సిఐ కరుణాకర్ వివరాలను వెల్లడించారు. 1).పెనుగొండ నరసింహులు తండ్రి రాజయ్య ,20 సంవత్సరాలు, డ్రైవర్.ఎల్లంపేట్, మాచారెడ్డి మండల్, కామారెడ్డి జిల్లా. 2).కుంచం లక్ష్మణ్ తండ్రి శంకర్, 24సంవత్సరాలు ,వృత్తి:వ్యవసాయం,ఎల్లంపేట్, మాచారెడ్డి మండల్, కామారెడ్డి జిల్లా 3).భూక్యా లక్ష్మణ్ తండ్రి.శ్రీరామ్, (20)నంది తండా,మాచారెడ్డి మండల్,కామారెడ్డి జిల్లా పట్టుబడిన ఈ ముగ్గురు నిందితులు ఒరిస్సా రాష్ట్రం, మల్కాన్ గిరి అటవీ ప్రాంతంలో కొనుగోలు చేసి మహారాష్ట్ర,షోలాపూర్ నందు విక్రయించుటకు నిషేధిత గంజాయిని తీసుకెళ్తుండగా పట్టుకోవడం జరిగిందని వెల్లడించారు.ఈ ముగ్గురిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగిందని తెలియజేశారు. వాహన తనిఖీలలో నిషేధిత గంజాయిన అక్రమంగా తరలించే నిందితులను పట్టుకున్న సీసిఎస్ మరియు వన్టౌన్ పోలీసులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అభినందించారు.

## మహదేవ రెడ్డిని సన్మానించిన టిఎస్ పిఆర్టీయూ మండల శాఖ

ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన కె. మహదేవ రెడ్డిని పిఆర్టీయూ టిఎస్ ఆత్మకూరు(ఎం)మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ టిఎస్ రాష్ట్ర నాయకులు యాస పద్మారెడ్డి, జిల్లా నాయకులు పాండురంగం, కృష్ణారెడ్డి, కరుణాకర్, చిత్తరంజన్, అరవిందరాయుడు, లక్ష్మణ్, రవీందర్ ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగం పై కలెక్టర్ కు ఫిర్యాదు

**-విషరణ జరిపి తగు చర్యలు తీసుకోవాలి పలు ప్రజా సంఘాల వినతి.**



ప్రజా స్వేచ్ఛ /పాలేరు /

పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలో 2017- 18 సంవత్సరానికి గాను, ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ (50) నిర్మాణానికి మంజూరైన నాలుగు కోట్ల యాభై లక్షలు రూపాయల నిధుల దుర్వినియోగం, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలు, అసంపూర్తి నిర్మాణాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఖమ్మం రూరల్ మండలానికి చెందిన పలువురు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. పలుమార్లు అధికారులకు విన్నవించిన గాని, చర్యలు తీసుకోవట్లేదని వాపోయారు. విచారం జరిపి చర్యలు తీసుకోకపోతే, రాష్ట్ర లోకయుక్తను ఆశ్రయించనున్నట్లు ఫిర్యాదారుడు తెలిపారు.

## మోటాకొండూర్ లోని బాలుర వసతి గృహంలో ఉచిత ప్రవేశాలకై ఆడ్మిషన్లు ప్రారంభం



ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ ఎస్సీ బాలుర వసతి గృహంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసీ, మైనార్టీ విద్యార్థులు ఉచిత ప్రవేశాల కోసం అడ్మిషన్లు ప్రారంభమైనవని బాలురు దరఖాస్తు చేసుకోగలరు అని ప్రభుత్వ వసతి గృహ సంక్షేమ శాఖ అధికారి కె ఆనంద్ కోరారు. ఆయన పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో 2024-2025 విద్యాసంవత్సరానికిగాను పదవ తరగతి వరకు చదువుకోవాడానకీ నిరుపేద బాలురు వసతి గృహంలో ప్రవేశం కోసం ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం(ఇన్కం సర్టిఫికెట్), చదువుతున్న ధృవీకరణ పత్రం(బోనోఫైడ్ లేక టీసీ)నాలుగు పాస్ ఫోటోలు దరఖాస్తు పత్రానికీ జతపర్చి బాలుర వసతి గృహంలో స్వయంగా వచ్చి అందచేయాలని అన్నారు. ఏమైనా సందేహాలు ఉన్నట్లు అయినా ఈ ఫోన్ నెంబరుకు 9948263323 ఫోన్ ద్వారా సంప్రదించండి అని వార్డెన్ ఆనంద్ తెలిపారు.

# బిఈడి చేసిన వారికి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వినతి

జగిత్యాల ప్రతినిధి,- ప్రజా స్వేచ్ఛ

రాష్ట్రంలో పిఎస్ హెచ్ఎం పదోన్నతులలో బిఇడి చేసిన వారిని కూడా పరిగణనలోకి పదోన్నతులు కల్పించాలని జగిత్యాల జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ విషయమై పట్టభద్రుల శాసన మండలి సభ్యులు తాటిపర్తి జీవన్ రెడ్డికి ఉపాధ్యాయ.సంఘాల నేతలు గురువారం వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు జీవన్ రెడ్డి స్పందించి ముఖ్యమంత్రి , విద్య శాఖ ఉన్నతాధికారులకు సమస్య పరిష్కారం కొరకు పోన్ ద్వారా వివరించారు. ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, పీఎస్ హెచ్ఎం పోస్టుల ప్రమోషన్ కోసం బీఈడీతో ఎస్జీటీగా నియామకమైన వారు పూర్తిగా అర్హులని ప్రకటించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఇటీవల విడుదల చేసిన బదిలీలు, ప్రమోషన్ షెడ్యూల్ ఎల్ ఆర్ సి నం 565లో జూన్ 3న ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేశారని జీవన్ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కనీసం ఇంటర్మీడియట్, డీఈడీ ఉన్నా సరే, వారిని కూడా ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పోస్టులకు పరిగణిస్తూ సీనియారిటీ లిస్ట్ తయారు చేయమని స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చారని అంతేకానీ బీఈడీ ఉన్నవారికి ప్రమోషన్లు ఇవ్వకూడదని ఎక్కడా చెప్పలేదన్నారు స్కూల్



అసిస్టెంట్ క్యాడర్ పోస్టుకు కచ్చితంగా డిగ్రీ, బీఈడీ ఉండాలి కాబట్టి డిగ్రీ , బీఈడీ ఉన్నవారు కచ్చితంగా పీఎస్ హెచ్ఎం ప్రమోషన్ పోస్టుకు పూర్తిగా అర్హులని గతంలో 2009 నుండి 2015 వరకు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పించి ఈ సారి కేవలం డిఇడి అర్హతలు కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులతోనే పిఎస్ హెచ్ఎం పదోన్నతులు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇది సీనియర్ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని, దీన్ని ఉపసంహరించుకొని, పాత విధానాన్ని అనుసరించి డిఇడి , బిఇడి అర్హతలు కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయల్సిందిగా కోరారు పిఎస్ హెచ్ఎం పోస్టులకు పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు తిరిగి ప్రాథమిక పాఠశాలల్లోనే విధులు నిర్వహించే సందర్భంలో జూనియర్ ప్రధానోపాధ్యాయులు గా సీనియర్ సహాయకులు పని చేయడం ద్వారా మానసిక వేదన కు గురి అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికి సమ న్యాయం జరిగే విధంగా 65 వేల ప్రాథమిక ఉపాధ్యాయుల విశాల ప్రయోజనాల దృష్ట్యా, సాంకేతిక పొరపాటును సరిచేస్తూ ఆదేశాలు చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు యాళ్ల అమర్ నాథ్ రెడ్డి,తూంగురి సురేష్,మచ్చ శంకర్,బోగ రమేష్,గంగాధరి మహేష్,గొల్లపల్లి మహేష్ గౌడ్,బోనగిరి దేవయ్య,యెన్నం రాం రెడ్డి,దూమల శంకర్ బాబు,బోయినపల్లి ఆనందరావు,గుర్రం శ్రీనివాస్ గౌడ్,బైరం హరికిరణ్,బోయినపల్లి ప్రసాద్ రావు,రాంచంద్రం,నరేందర్, ఓడ్నల రాజశేఖర్, అయిల్నేని నరేందర్ రావు,నరుకుల నర్సయ్య,మ్యాన పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

### – జిల్లా కలెక్టర్ కు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ



జగిత్యాల ప్రతినిధి,- ప్రజా స్వేచ్ఛ

జగిత్యాల పట్టణంలోని 4వ వార్డులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, నియమ నిబంధనల మేరకు జరుగుతున్నాయా లేదా అని తేల్చి అక్రమ నిర్మాణాలు అయితే చర్యలు తీసుకోవాలని గురువారం నాడు జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ రాశారు. జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల దేవిశ్రీ గార్డెన్‌కు సమీపంలోని జగిత్యాల మున్సిపాలిటీలోని వార్డు నెం.4లో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పక్కదారి పట్టించి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ నిర్మాణాన్ని అనుమతులు తీసుకున్నారా లేదా అనుమతులు లేకుండా చేశారా అనేది విచారణ జరిపించాలని సూచించారు. ఒక వేళ అనుమతి ఉంటే అనుమతి ప్రకారం నిర్మాణమా, అక్రమ నిర్మాణామా తేల్చి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు.అంతేకాకుండా ఇంత జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ విభాగం ఏం చేస్తోందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఏమైనా అక్రమ నిర్మాణంపై విచారణ చేసి సంబంధిత వారిపై అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు పంపిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సూచించారు.

## రాత పరీక్షా లేకుండానే ఉద్యోగాలు ఇవ్వాలి

### -సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన



జగిత్యాల ప్రతినిధి, ప్రజా స్వేచ్ఛ

ఆశా వర్కర్లకు ఎలాంటి రాత పరీక్షా లేకుండానే ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన ప్రభుత్వాన్ని కోరారు. ఆశాలకు నష్టం కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సులోచన డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా గురువారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముందు ఆశాలు నిరసన చేపట్టారు. దీనికి సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని సూచించారు. ఆశాలకు టార్గెట్ ఇస్తూ పని ఒత్తిడి తీసుకువస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు పని భారం తగ్గించే విధంగా జాబ్ చార్జ్ ఉత్తర్వులను ఇవ్వాలని కోరారు. జీతాలు చెల్లించడంలో ఆలస్యం చేయకుండా ప్రతినెల రెండవ తారీఖునే అందజేయాలని సులోచన కోరారు. వీటితోపాటు ఆశ వర్కర్ల ఇతర న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సులోచన కోరారు. నిరసన కార్యక్రమంలో ఆశ యూనియన్ అధ్యక్షురాలు ఆత్మకూరి లత, కార్యదర్శి మమత, జిల్లా కమిటీ సభ్యురాళ్లు జీవలక్ష్మి, జ్యోతి, వసంత, సంధ్య, దివ్య, సరిత, రాణి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్, జిల్లా నుండి పెద్ద ఎత్తున ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అప్పాయిపల్లి కి వెళ్ళే రహదారి లో బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయాలి

### -బి జె పి మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం



నాగర్ కర్నూల్ -ప్రజా స్వేచ్ఛ

లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి కి వెళ్ళే రహదారి లో బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయాలనీ బి జె పి మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం అన్నారు. గురువారం వారు బ్రిడ్జి నిర్మాణం పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా లింగాల మండల కేంద్రము లో విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ వర్షా కాలం ప్రారంభం కావడంతో గ్రామానికి వెళ్ళే వాహనాలు. ఇబ్బంది పడుతున్నా రని వెంటనే నిలిపి వేసిన పనులు పూర్తి చేయాలని వారు అధికారులకు కోరారు.

## ప్రభుత్వ సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవాలి.

జగిత్యాల ప్రతినిధి, ప్రజా స్వేచ్ఛ

విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యాభ్యాసం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు.గురువారం రోజున కొడిమ్యాల, మల్యాల మండల కేంద్రాలలో జరిగిన బడి బాట కార్యక్రమంలో భాగంగా ఏక రూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాలను చొప్పదండి ఎమ్మెల్యే తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారతలో భాగంగా అమ్మ ఆదర్శ కమిటీలకు పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు, విద్యుత్, త్రాగునీరు, పెద్ద, చిన్న మరమ్మత్తుల పనులను కమిటీలకు అప్పగించడం ముఖ్యమంత్రి ఆలోచనా విధానాలకు అనుగుణంగా జరిగిందని తెలిపారు. ఆయా పనులను కమిటీలు పర్యవేక్షించాలని అన్నారు. మహిళల భాగస్వామ్యంతో అప్పగించిన పనులు సక్రమంగా చేస్తాయని తెలిపారు. అందుకు నిదర్శనం కేవలం 20 రోజుల్లోనే మహిళా సంఘాల సభ్యులు పాఠశాలల పిల్లలకు యూనిఫాం లు కట్టించడం జరిగాయని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 591 పాఠశాలల్లో రు. 43.45 కోట్లతో పనులు చేపట్టడం జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతున్నదని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాద్యాయులు పనిచేస్తున్నారని , భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని



తెలిపారు. అవసరం మేరకు డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుచేయడం జరుగుతున్నదని తెలిపారు. దేవుడి తరువాత తలరాత మార్చే శక్తి కేవలం ఉపాధ్యాయులపై వుందని తెలిపారు. వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలని అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉందని, ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన చేసి విద్యార్థులను మంచి పౌరులుగా, ఉత్తములుగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 2 వేల కోట్లు నిధులను కేటాయించారని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం లో మొదటి స్థానంలో జిల్లాను నెలకొల్పాలని అన్నారు. స్వంత పిల్లల్లాగ విద్యార్థులను చూసుకోవాలని అన్నారు. చొప్పదండి నియోజక వర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దాలని అన్నారు. ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. కార్యక్రమం మొదట్లో రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య, నోటు పుస్తకాలను ఎమ్మెల్యే, కలెక్టర్ లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డి ఆర్ డి ఓ సంపత్ రావు, డీపీవో దేవరాజ్, డి ఈ ఓ జగన్ మోహన్ రెడ్డి, మండలాల ప్రజా ప్రతినిధులు, పాఠశాలల ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాలలో కమిటీలు, స్వయం సహాయక బృందాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు గ్రామంలో బడిబాట

ఆలేరు మండలం.ప్రజా స్వేచ్ఛ

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంటింటా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూషపాక రాములు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటా విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రైవేటు పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలకు పంపకండి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య విధానాన్ని తీసుకువస్తున్నామని బడి ఈడు లేని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి అందుకే బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు ఫీజు రాయితీలు కట్టడం వల్ల నిరుపేద విద్యార్థులు తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక అల్లాడిపోతున్నారని ఏదైతే ప్రభుత్వం ఎల్కేజీ నుండి పీజీ వరకు పదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం పాఠశాలను మన గ్రామంలోనే ఏర్పాటు చేశారని మీరందరూ కూడా ప్రైవేట్ పాఠశాలలకు పంపియకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈరోజు కొల్లూరు గ్రామంలో మహమ్మద్ ముస్తఫా పేరెంట్స్ తల్లిదండ్రులకు ఇంటికి వెళ్ళి ప్రైవేట్ పాఠశాలలకు పంపివ్వకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపియాలని విన్నపం చేశారు.ఆరో తరగతి విద్యార్థులు ప్రాథమిక పాఠశాల నుండి 12 మంది ఏకశిలా పాఠశాల నుండి జాయిన్ చేసుకోవడం జరిగింది. నిన్న రాని విద్యార్థులు కూడా ఈరోజు పూర్తిగా అందరికీ ఏకరూప దుస్తువులు టెక్ట్స్ బుక్స్ నోట్ బుక్స్ పూర్తిగా పంపిణీ చేయడం అయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్ నాయక్, కొండపాక సత్యనారాయణ, పద్మ కుమారి, సంధ్యారాణి అరుణకుమారి వ్యాయామ



ఉపాధ్యాయురాలు లావణ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ బాబా. శివారెడ్డి స్వాతి. అంగన్వాడి టీచర్లు సుధా మేడం విద్య కమిటీ చైర్మన్ ధూపటి కవిత విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు కూడా. ఈరోజు పూర్తిగా అందరికీ ఏకరూప దుస్తువులు టెక్ట్స్ బుక్స్ నోట్ బుక్స్ పూర్తిగా పంపిణీ చేయడం అయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్ నాయక్. కొండపాక సత్యనారాయణ పద్మ కుమారి సంధ్యారాణి అరుణకుమారి వ్యాయామ ఉపాధ్యాయురాలు లావణ్య. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ బాబా. శివారెడ్డి స్వాతి. అంగన్వాడి టీచర్లు సుధా మేడం విద్య కమిటీ చైర్మన్ ధూపటి కవిత విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాల పంటలపై ముందస్తు ప్రణాళిక అవగాహన







**వికారాబాద్ ప్రజా స్వేచ్ఛ**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధనా స్థానం, ఏరువాక కేంద్రం, తాండూర్ వారి ఆధ్వర్యంలో వానకాలం పంటలపై ముందస్తు ప్రణాళిక అవగాహన కార్యక్రమం ధరూర్ మండలం, కేరెల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి వ్యవసాయ పరిశోధన స్థానం, తాండూర్ డాక్టర్ సి.సుధారాణి మాట్లాడుతూ అపరాల పంటలలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు పంట యాజమాన్య చర్యలను రైతులకు వివరించారు. ఆ తర్వాత వ్యవసాయ పరిశోధన స్థానం తాండూర్ శాస్త్రవేత్త డాక్టర్ టి.రాజేశ్వర్ రెడ్డి వానాకాలం పంటల్లో ఆశించే వివిధ పురుగుల మరియు తెగుళ్ళకు చేపట్టాల్సిన సస్యరక్షణ గురించి అదే విధంగా వివిధ పురుగుల మందు మోతాదు మరియు విత్తన శుద్ధి పద్ధతి గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ టి. లక్ష్మణ్ గా కంది, పత్తి పంటలలో ఎత్తుమడల గురించి రైతులకు వివరించారు. వ్యవసాయ పరిశోధన స్థానం తాండూర్ శాస్త్రవేత్త, డాక్టర్ పరిమల వరిలో, మొక్కజొన్న పంటలలో అందుబాటులో ఉన్న వివిధ రకాల వంగడాల గురించి, కాలవ్యవధుల మరియు వాటి లక్షణాల గురించి వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ గారు మాట్లాడుతూ సేంద్రీయ ఎరువుల ఆవశ్యకత గురించి వివరించారు. అదేవిధంగా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త యమునా గారు మాట్లాడుతూ లింగాకర్షణ బుట్టల వాడే విధానం, వాటి యొక్క ఆవశ్యకత వాటి యొక్క ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ఏ.డి.ఏ స్వరూప వివిధ మండలాల వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొనడం జరిగింది.

# దళిత బంద్ 12 లక్షలు పెంచి పునరుద్దరణ చేయాలి

## -మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి



**వరంగల్ ప్రజా స్వేచ్ఛ**

మాలమహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం వరంగల్ జిల్లా శంబుని పేట సంఘం కార్యాలయం లో జిల్లా ఉపాధ్యక్షులు మన్నె కరుణాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిది గా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి హాజరు అయి ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో నామినేటెడ్ పదవులు భర్తీ చెసెటప్పుడు మాలలకు కేటాయించి న్యాయం చేయాలనీ కోరారు. 37 కార్పొరేషన్ చైర్మన్ లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కటి కూడ మాలలకు కేటాయించలేదని అన్నారు. మాలలు మాలసంఘాలు కాంగ్రెస్ గెలుపు కోసం పని చేశామన్నారు. మాదిగ సంఘాలు మంద క్రిష్ణ మాదిగ బీజేపీ కోసం పనిచేయడం జరిగింది అన్నారు. త్వరలో మాలమహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులకు వినతి పత్రాలు ఇస్తా మన్నారు. దళిత బంద్ ను 12 లక్షలకు పెంచి పునరుద్దరణ చేయాలన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు చేయకుండా న్యాయ బద్దంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ కార్యదర్శి మాదాసు మహేందర్, సీనియర్ నాయకులు ఉసిల్ల కుమార్, బన్న కృష్ణ, రమేష్ రెడ్డి, మాళ్ళ సమ్మయ్య, హరీష్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పే -దా -స్కూల్ -ఆఫ్ -ఎక్సెన్స్ -ప్రారంభోత్సవంలో పాల్గొన కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా స్వేచ్ఛ**

హయత్ నగర్ డివిజన్లోని సూర్య నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన పే -దా -స్కూల్- ఎక్సెన్స్ -ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్కూల్ ఏర్పాటుచేసిన శ్రీనివాస్ కి శుభాకాంక్షలు తెలుపుతూ, విద్యార్థులకు చిన్నతనం నుంచే మంచి విద్యాబుద్ధులతో పట్టు మన తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను కూడా నేర్పించాలని వారు తెలిపారు. అదేవిధంగా పేద మధ్య తరగతి పిల్లలను దృష్టిలో ఉంచుకొని ఫీజు పరిమితే ఉండే ఉండాలని ప్రొప్రేటర్ శ్రీనివాస్ కి వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంటు జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , బీజేపీ సీనియర్ నాయకులు ఎర్రవెల్లి సత్యనారాయణ , సూర్య నగర్ కాలనీ ఈస్ట్ అధ్యక్షులు యాదగిరి. మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు...

# రైల్వే ప్రమాదంలో గాయపడ్డ వినయ్ సాయిని, పరామర్శించిన చింతలపూరి సునీత శ్రీనివాస్ రెడ్డి



**ఆలేరు ప్రజా స్వేచ్ఛ**

జమ్మికుంట రైల్వే స్టేషన్ ఉప్పల్ రైల్వే సమీపంలో ప్రమాదానికి తీవ్ర గాయాలతో బయటపడ్డ ఆలేరు పట్టణానికి చెందిన మున్సిపల్ కార్మికుడు చిందలియా వినయ్ సాయిని వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి మనోధైర్యం చెప్పి ఓదార్చిన ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్ ఒకటో వార్డు చింతల పూరి సునీత శ్రీనివాస్ రెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ గుప్తశమంత రెడ్డి, ద్వారాపు శంకర్ శేఖర్ పరామర్శించడం జరిగింది. పరామర్శించి మనోధైర్యం చెప్పి ఓదార్చిన ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్ ఒకటో వార్డు చింతల పూరి సునీత శ్రీనివాస్ రెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ గుప్తశమంత రెడ్డి, ద్వారాపు శంకర్ శేఖర్ పరామర్శించడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు పది శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందే

-ఎం.ధర్మనాయక్ రాష్ట్ర అధ్యక్షులు గిరిజన సంఘం
-అన్ని శాఖలలో 10% శాతం రిజర్వేషన్ అమలు చేయాలి
-ప్రమోషన్లలో రిజర్వేషన్ అమలు చేయాలి.
-అధికారులు రిజర్వేషన్ అమలు చేయకపోతే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతాం
-రాష్ట్రంలో గిరిజన రిజర్వేషన్ అమలు కాకపోతే మరో పోరాటం




**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ .**

హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలు నాయక్ అధ్యక్షత వహించారు. సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు. ఎం ధర్మనాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజల్లు 10 శాతం ఉన్నారని గత పది సంవత్సరం కాలం పోరాటం చేసి జీవో నెంబర్ 33 ను తీసుకొచ్చారు. జీవోను తెలంగాణ రాష్ట్రంలో విద్య ఉద్యోగాల్లో, అన్ని రంగాల్లో పది శాతం గిరిజనులకు రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు జీవో అమలు చేయకుండా కొంతమంది అధికారులు నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రమోషన్లు రిజర్వేషన్ అమలు చేయకుండా కొంతమంది కోర్టులో చుట్టూ తిరిగి గిరిజనులకు నష్టం చేసే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి 10% జీవో నంబర్ 33 ను అన్ని శాఖలలో తూచా తప్పకుండా అమలు చేయాలని వారు అన్నారు. ఇప్పటికి అనేక సంస్థలలో 10 సంవత్సరాల పాటు గిరిజనులు 10% పాటు నష్టపోయి ఉన్నారని వారు అన్నారు. జెన్కో ,విశ్వ విద్యాలయాలలో ఉన్నటువంటి గిరిజన ఉద్యోగులకి ప్రమోషన్లు రిజర్వేషన్ ఇవ్వకుండా మోసం చేసే ప్రయత్నం కొనసాగుతున్నదని వారు అన్నారు. ఇదే జరిగితే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి గిరిజన తెగలు అన్ని ఒక్కటై తమ రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా మరో పోరాటాన్ని కొనసాగిస్తామని వారు అన్నారు. ఇప్పుడు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనగా అభివర్ధిస్తా వస్తున్నది. కనుక ఎక్కడ గిరిజనులకు అన్యాయం జరగకుండా 10% రిజర్వేషన్ అమలయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోర్టుల్లో కూడా ప్రభుత్వమే వాదన వినిపించి పది శాతం రిజర్వేషన్ అమలయ్యే విధంగా చూడాలని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంగోత్ కృష్ణా నాయక్. సిఐటియు జిల్లా కార్యదర్శి. సభావత్ కిషన్ నాయక్. సిఐటియు నాయకురాలు మీనా మహేష్ దుర్గే. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: మిద్దెల జితేందర్

## -కాంగ్రెస్ పార్టీలో చేరిన సయ్యద్ ఇస్మాయిల్



**ఎల్బీనగర్ ప్రజా స్వేచ్ఛ** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ సమక్షంలో మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ కు చెందిన కార్మిక నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేటలోని సేవాదళ్ రాష్ట్ర కార్యాలయంలో మిద్దెల జితేందర్ సయ్యద్ ఇస్మాయిల్ కు కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులను చేయాలని సూచించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ, సేవాదళ్ ను బలోపేతం చేసేందుకు పాటుపడాలని అన్నారు.

**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి: సయ్యద్ ఇస్మాయిల్**

కాంగ్రెస్ పార్టీ, సేవాదళ్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పార్టీలో చేరిన సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు.

# యాదాద్రి ఆలయ అధికారులతో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రివ్యూ



**యాదగిరిగుట్ట జూన్13: ప్రజా స్వేచ్ఛ** యాదాద్రి ఆలయం అధికారులతో ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అభివృద్ధిపై భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఈ సమావేశంలో మాట్లాడారు. దర్శనం చేసుకొని బయటకు వచ్చినటువంటి భక్తులకు తాత్కాలిక షెడ్డు నిర్మాణంతో వారు ప్రశాంతంగా ఉంటారని అభినందనలు తెలిపారు. అదేవిధంగా మరిన్ని చోట్ల మూత్రశాలలు ఏర్పాటు చేయాలన్నారు. స్వాతి నక్షత్రం సందర్భంగా చేసే వారికి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. డార్మెంటరీ హాల్లో పడుకునే వారి సంఖ్య ఎక్కువగా ఉండేందుకు ఆల్ పెంచుతున్నట్లు తెలిపారు. అన్నదాన సత్రంలో 1000 మంది భక్తులకు భోజనం చేసే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దాంతోపాటు కొండపై ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గూడూరు టోల్గేట్ నుండి రాగిరి కమాన్ వరకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఎక్కువగా సౌకర్యాలు కల్పిస్తే ఎక్కువ

Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492